# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం



గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న రేగా

మణుగూరు టౌన్, అక్టోబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వేలకోట్లు వెచ్చిస్తున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ముత్యాలమ్మనగర్‌లో రూ. కోటి వ్యయంతో నిర్మించిన లైబ్రెరీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత సీఎం కేసీఆర్ గ్రంథాలయ శాఖలో భారీ సంస్కరణలు తీసుకువచ్చి గాడిలో పెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురుకులాలను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. గుట్టమల్లారంలో రూ. 5 కోట్లఅంచనా వ్యయంతో నిర్మించనున్న టీడబ్ల్యూ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్ వన్

పినపాక, అక్టోబర్ 5: అభివృద్ధి, సంక్షేమంలో మనమే నెంబర్ వన్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. తోగ్గూడెం, వెంకట్రావుపేట, సింగిరెడ్డిపల్లి, జానంపేట, దుగినేపల్లి, కిష్టాపురం, మల్లారం గ్రామ పంచాయతీల్లో గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో గ్రామాలు, పట్టణాలన్నీ సమగ్ర అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కేసీఆర్ ఉంటేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పీటీసీ దాట్ల సుభద్ర, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ వర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీశ్ రెడ్డి, ఎంపీటీసీలు సత్యం, శేఖర్, సర్పంచులు శ్రీలత, వసంత, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రేగా

## అన్ని వర్గాల, కులాల శ్రేయస్సే బీఆర్ఎస్ ధ్యేయం

అశ్వాపురం, అక్టోబర్ 5: రాష్ట్రంలో అన్ని వర్గాలు, కులాల శ్రేయస్సే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. స్థానిక రైతువేదికలో గురువారం బతుకమ్మ చీరెలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేసి మాట్లాడారు. అనంతరం మార్కెట్ యార్డులో సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఏటా బతుకమ్మ పండుగ సమయంలో చీరెలు అందజేసి ఆడపడుచులను ప్రభుత్వం గౌరవిస్తున్నదని గుర్తుచేశారు. అన్ని మతాల పండుగలకు కానుకలు ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదని సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. రాష్ట్రంలో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా సామగ్రిని ప్రభుత్వం అందిస్తుందని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు దేశానికే ఆదర్శమన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పినపాక, అక్టోబర్ 5: మండలంలోని ఉప్పాక గ్రామానికి చెందిన సాయికుమార్ (32) కుటుంబ కలహాలతో బుధవారం పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఖమ్మం తీసుకెళ్లి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. ప్రేమ వివాహం చేసుకున్న సాయికుమార్ భార్య స్వప్న కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన విదితమే. భార్యాభర్తలిద్దరు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## పంచాయతీ అధికారికి స్థానికుల ఫిర్యాదు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 5 : నివాస ప్రదేశాల మధ్య మాంసం దుకాణాలు తొలగించాలని స్థానికులు గురువారం పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దుకాణాలనిర్వహణతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నదని, దుర్వాసనతో పాటు అపరిశుభ్రత కారణంగా దోమలు చేరి రోగాల బారిన పడాల్సి వస్తున్నదని అన్నారు. పంచాయతీ ఈవో గజవెల్లి హరికృష్ణ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శేఖర్, యసోద వెంకట్రావు, పవన్‌కుమార్, మోహన్‌రావు, రాము, చిలకారావు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధుతో దళిత కుటుంబాల్లో వెలుగులు

దుమ్ముగూడెం, అక్టోబర్ 5: దళితులు ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఓ పత్రికలో అధికార పార్టీలో అవినీతి తంతు, దళితబంధు పథకంలో లక్షల వసూలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని పార్టీని ప్రజలను ఇబ్బందులకు గురిచేసేందుకు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఇటువంటి నిరాధార రాతలను, పార్టీ వ్యతిరేక శక్తుల దుష్ప్రచారాన్ని దళితులంతా ఏకమై తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## 1వ తేదీనే పెన్షన్ ఖాతాల్లో జమచేయాలి

భద్రాచలం, అక్టోబర్ 5: ప్రతినెల 1వ తేదీనే పెన్షన్ తమ ఖాతాల్లో జమచేయాలని కోరుతూ భద్రాచలం ఆర్డీవో మంగీలాల్‌కు ఆల్ పెన్షనర్స్ సంఘం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. తొలుత ఆల్ పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెన్షనర్ల సంఘం కార్యాలయం నుంచి తాతగుడి సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 2023 జులై 1 నుంచి ఐఆర్‌ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆర్డీవో ప్రభుత్వానికి ఈ మెమోరాండంను పంపిస్తానని అన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేఎస్ఎల్వీ ప్రసాద్, చల్లగుండ్ల నాగేశ్వరరావు, మాదిరెడ్డి రామ్మోహనరావు, బద్రీనాథ్, ఎస్ రాజాబాబు, ఐవీ సత్యనారాయణ, డీ వెంకటేశ్వర్లు, అక్కయ్య, సుబ్బయ్య చౌదరి, విజయలక్ష్మి, జీ నాగరాజు, దుర్గాప్రసాద్, అజయ్‌కుమార్, ఆర్ రమణారావు పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్లుగా పలువురి ఎంపిక


ప్రశాంత్

ఆళ్లపల్లి, అక్టోబర్ 5: బుధవారం విడుదలైన పోలీస్ రాత పరీక్షల్లో ఆళ్లపల్లి గ్రామానికి చెందిన నరెడ్ల శ్రీను కుమారుడు నరెడ్ల ప్రశాంత్ ఉత్తీర్ణత సాధించి టీఎస్ఎస్‌పీ బెటాలియన్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు.


కల్పన

గుండాల, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ రాత పరీక్షల్లో మండలంలో ముగ్గురు ఎంపిక అయ్యారు. సాయనపల్లి గ్రామానికి చెందిన గిరి పుత్రిక ఇర్ప నాగేశ్వరరావు కూతురు కల్పన సివిల్ కానిస్టేబుల్‌కు ఎంపికైంది. గుండాలకు చెందిన దేవసాని శ్రీను కుమారుడు నీల్ టీఎస్‌పీఎస్ బెటాలియన్ కానిస్టేబుల్‌గా, గుండెబోయిన నాగరాజు కుమారుడు రాకేశ్ అగ్నిమాపక శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.



సారపాక, అక్టోబర్ 5: బూర్గంపహాడ్ మండలంలో ఏడుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన మారుడి వెంకటేశ్వర్లు రెడ్డి టీఎస్పీ కానిస్టేబుల్‌గా, బూర్గంపహాడ్‌కు చెందిన బర్ల రఘు, అనూప్, అంజనాపురం గ్రామానికి చెందిన వినోద్, పోలవరం గ్రామానికి చెందిన శ్వేతతో పాటు మరో ఇద్దరు కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించారు.




రాజు, సాయికుమార్, కోటేశ్వరరావు

కరకగూడెం, అక్టోబర్ 5: కానిస్టేబుల్ ఫలితాల్లో మండలానికి చెందిన ముగ్గురు యువకులు కొలువులు సాధించారు. మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన మాటూరి రాజు (ఏఆర్), ఇదే గ్రామానికి చెందిన మాటూరి కోటేశ్వరరావు (బెటాలియన్), అనంతారం గ్రామానికి చెందిన అత్తె సాయికుమార్ (టీఎస్ఎస్పీ)గా ఎంపికయ్యారు. పోలీస్ ఉద్యోగాలు సాధించడంతో తల్లి దండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## అద్దెకు యాంత్రీకరణ పనిముట్లు

కరకగూడెం, అక్టోబర్ 5: మండలంలోని రైతులు, మహిళా రైతులకు ఐకేపీ ఆధ్వర్యంలో అద్దె పద్ధతిలో యాంత్రీకరణ పనిముట్లు అందజేస్తున్నట్లు ఆ సంఘం ఏపీఎం త్రిగుణ తెలిపారు. గురువారం కుర్నవల్లి గ్రామంలో ఎంపీపీ రేగా కాళిక ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నదన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సభ్యులైన మహిళా రైతులు అభివృద్ధి పథంలో నడవాలని సదుద్దేశంతో కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. రైతులు వ్యవసాయ రంగానికి ఉపయోగపడే పనిముట్లను అతి తక్కువ అద్దెకు తీసుకుని వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సీసీలు ముత్యాలరావు, బీఆర్ఎస్ నాయకులు సోమయ్య, అక్కిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సముచిత గౌరవం


చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

## బతుకమ్మ చీరెల పంపిణీ లో ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట రూరల్, అక్టోబర్ 5 : సబ్బండ వర్గాలకు సముచిత గౌరవం కేసీఆర్ సర్కారులో దక్కుతోందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో గురువారం బతుకమ్మ చీరెల పంపిణీని ప్రారంభించి మాట్లాడుతూ క్రిస్మస్ పండగకు, రంజాన్, దసరా పండుగలకు పేదలకు దుస్తులను కుటుంబ పెద్ద స్థానంలో నిలిచి ముఖ్యమంత్రి అందజేస్తున్నారన్నారు. దేశానికి తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రిని గుండెల్లో పెట్టుకుని చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల చినవెంకటేశ్వరరావు, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **భద్రాచలం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రెంటాల సుధాకర్,** తండ్రి : **రెంటాల అచ్చయ్య (లేటు), వయస్సు :** 36 సం||లు, **నివాసం :** ఇ.నెం. 3-6, రెబ్బవరం గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మునిసిపల్ పరిధిలో చేరిన, పాల్వంచ పట్టణ వికలాంగుల కాలనీ, యందు నేను మీకు విక్రయించిన ఇ.నెం. 22-5-31/3 దాఖలా ఆర్.సి.సి. బిల్డింగ్ అందుకు అనుభందమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం 89.72 చ||గ|| / 75.00 చ||మీ||, RCC Plinth Area : 150.00 Sq.Fts, డాక్యుమెంట్ నెం. **5107/2022**

సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు** : నాగేశ్వరరావు గారి ఇల్లు, **పడమర** : గొడ్ల వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **ఉత్తరం** : గల్లీ తదుపరి తీట్ల ఆనంద్ గారి ఇల్లు, **దక్షిణం** : శాగలబాబు గారి స్థలం మరియు శాగల అన్నపూర్ణ గారి ఇల్లు.

**పలివెల గణేష్ బాబు**
అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**PLOT FOR SALE**



★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలో. ఫోన్: 9154102338.

NT-310375

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

**NT-310380-AII**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.